www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి<br>YADADRI BHUVANAGIRI | సంపుటి: 1<br>VOLUME : 1 | సంచిక: 294<br>ISSUE : 294 | శనివారం, 21 మార్చి, 2026<br>SATURDAY, MARCH 21, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి<br>EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8<br>PAGES : 8 | వెల: 5-00<br>RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## ఐదుగురిని మింగేసిన ఫొటో సరదా

• గోదారిలో మునిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతు

2 లో..



# ఇంటింటికీ ఇందిరమ్మ బీమా!

• రేషన్ కార్డుదారులకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం • రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల బీమాధ • కుటుంబ పెద్ద ఏ కారణంతో మరణించినా పరిహారం • జూన్ 2వ తేదీ నుంచే అమల్లోకి.. • బడ్జెట్లో 9 కొత్త పథకాలను ప్రకటించిన సర్కార్..

**తెలంగాణ బడ్జెట్ @ రూ.3,24,234 కోట్లు**

| రెవెన్యూ వ్యయం | మూలధన వ్యయం |
|---|---|
| రూ.2,34,406 కోట్లు | రూ.47,267 కోట్లు |



• ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు అల్పాహారంగా పాలు, రాగి జావ • ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం • ప్రభుత్వోద్యోగుల నగదు రహిత ఆరోగ్య పథకం పునరుద్ధరణ • దేశంలోనే తొలిసారిగా ఉద్యోగులకు ప్రమాద బీమా స్కీం • ఉద్యోగి ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి 1.2 కోట్లు • 'చేయూత' కింద మరో 2లక్షల పింఛన్లు • 'సీఎం ఓవర్సీస్ ఎంప్లాయిమెంట్'తో యువతకు ఉపాధి • ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2000 ఉపకార వేతనం • ఈ ఏడాది ఎక్సైజ్ నుంచి అదనంగా 4వేల కోట్లు పిండే ప్లాన్ • అసెంబ్లీలో 2026-27 బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క • శాసనమండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్

*హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 20:*

*ప్రజల ప్రయోజనాలే పరమావధిగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యమంటూ రూ.3 లక్షల 24వేల 234 కోట్లతో పద్దును ప్రతిపాదించింది. ప్రజల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా, వారి కలలు సాకారం చేసేలా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రగతి పథం వైపు పయనిస్తున్నట్లు తెలిపింది. మొత్తం రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర పద్దు ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు, మూలధన వ్యయం - రూ.47,267 కోట్లుగా వెల్లడించారు. బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికమంత్రి రాష్ట్ర తలసరి ఆదాయం, అప్పులు, రెవెన్యూ వ్యయం తదితర వివరాలను వెల్లడించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో పాలనసాగిస్తున్నట్లుగా భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అటు శాసనమండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.*

మిగతా 2లో..



## రాష్ట్రంలో ఇకపై 'ప్లస్ టూ' విద్యావిధానం

• వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు • ఇప్పటివరకు రూ.3.47 లక్షల కోట్ల మేర అప్పులు చేశాం • అందులో రూ.3.30 లక్షల కోట్లు బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు, వాయిదాలు చెల్లించాం • మీడియాతో చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 20:

జాతీయ విద్యావిధానాన్ని అన్వయించుకొని దానికి అనుగుణంగా రాష్ట్ర విద్యావిధానంలో సంస్కరణలు తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి స్కూల్ ఎడ్యుకేషన్‌లో 'ప్రీ ప్రైమరీ టు ప్లస్ టూ' విధానాన్ని అమల్లోకి తేనున్నట్లు చెప్పారు. దేశంలోని అనేక రాష్ట్రాలు ఇప్పటికే ఈ విధానం అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. పదో తరగతి తర్వాత డ్రాపౌట్లు పెరుగుతున్న కారణంగా కూడా ఈ ఆలోచన చేసినట్లు తెలిపారు. శుక్రవారం శాసనమండలి హాల్లో మీడియాతో ముఖ్యమంత్రి చిట్ చాట్‌గా మాట్లాడారు. తెలంగాణ విద్యావిధానం రూపకల్పనలో విద్యా కమిషన్ సిఫారసులు ఫైనల్ కాదని, ఆ నివేదికను అధ్యయనం, విస్తృత అభిప్రాయ సేకరణ కోసం కె.కేశవ రావు కమిటీకి మిగతా 2లో..

## చిరందాసు ధనంజయకు గద్దర్ అవార్డు ప్రధానం

**రూ.5లక్షల నగదు**



చౌటుప్పల్, మార్చి 20 (వార్తా వేదిక సూర్య):

ఫిలింఫేర్ అవార్డు ద్వితీయ సంవత్సర గద్దర్ పేరు మీద ఇచ్చే అవార్డు. మొట్టమొదటిసారిగా డాక్యుమెంటరీ చిత్రాన్ని పద్మశాలి ముద్దుబిడ్డ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని నిర్మించి నందుకు చౌటుప్పల్‌కు చెందిన చిరందాసు ధనంజయకు మిగతా 2లో..






# అందరికీ ఇందిరమ్మ బీమా!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన మూడో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అడుగడుగునా ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్నా.. ప్రీ ప్రైమరీ విద్యార్థుల నుంచి వృద్ధుల వరకూ ప్రతి ఒక్కరిపైనా వరాలు కురిపించింది. ఆదాయం పెంచుకుంటూనే అభివృద్ధికి బాటలు పరుస్తున్నామని సంకల్పం చెప్పుకొంది. ఈ మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో; సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన మండలిలో శుక్రవారం ప్రవేశపెట్టారు. ''బడ్జెట్ అంటే సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు. ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు. ప్రజల జీవన స్థితిగతుల మార్పుకు దోహదపడే లెక్కలు'' అని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న ఆయన.. అందుకు అనుగుణంగానే కీలక పథకాలను ప్రకటించారు. ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశానికీ సాధ్యం కాని రీతిలో, కనీవినీ ఎరుగని మహత్తర 'ఇందిరమ్మ జీవిత బీమా పథకాని'కి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు పాత, కొత్త పథకాలన్నింటికీ కలిపి ఈసారి ఏకంగా రూ.1,45,591 కోట్లను కేటాయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీటికి కేవలం రూ.1,04,329 కోట్లను మాత్రమే కేటాయించగా.. రాబోయే ఆర్థిక సంవత్సరంలో రూ.41,262 కోట్లను అదనంగా కేటాయించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రూ.3,04,965 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. దీనికి రూ.19,269 కోట్లను పెంచి రూ.3,24,234 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను సమర్పించింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు కాగా; మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా ప్రతిపాదించారు. అంటే... పాత బడ్జెట్ కంటే కొత్త బడ్జెట్ 6.31 శాతం ఎక్కువ. బడ్జెట్లో సాగు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఈ రెండు రంగాలకే మొత్తం బడ్జెట్లో 26.66 శాతం నిధులు కేటాయించారు. ఇందులో వ్యవసాయం, సహకారం, పశు సంవర్ధక, మత్స్య, సాగునీటిపారుదల వంటి రైతు సంబంధిత శాఖలకు 14.59 శాతం నిధులు; ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళా, శిశు సంక్షేమానికి 12.07 శాతం నిధులు కేటాయించడం విశేషం! రైతు సంబంధిత శాఖలకు రూ.47,323 కోట్లు కోటాయించారు. కానీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ శాఖలకు కేటాయించిన రూ.49,486 కోట్లతో పోలిస్తే.. రూ.2,163 కోట్లు తక్కువ. ఇక, సంక్షేమ శాఖలకు ఈసారి రూ.39,144 కోట్లను కేటాయించారు. 2025-26లో ఈ శాఖలకు కేటాయించిన రూ.36,941 కోట్ల కంటే.. ప్రస్తుత కేటాయింపులు రూ.2,203 కోట్లు ఎక్కువగా ఉండడం గమనార్హం.

ఇంటి పెద్ద దుర్మరణం పాలైతే.. ఆ కుటుంబం చిన్నాభిన్నమవుతుంది! ఆర్థిక భరోసా లేని పేద, మధ్య తరగతి కుటుంబాలైతే రోడ్డునపడతాయి! తెలంగాణలో ఏ ఒక్కరికీ ఇటువంటి దుస్థితి ఎదురు కాకూడదనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది! దేశంలో ఇప్పటి వరకూ ఎక్కడా లేని విధంగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రకటించింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ రెండో



తేదీ నుంచి దీనిని అమలు చేయనుంది. రాష్ట్రంలో రేషన్ కార్డులు కలిగిన 1.15 కోట్ల కుటుంబాలకూ ఈ పథకం వర్తించనుంది! ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యార్థులు స్కూలుకు వెళ్లారనుకోండి! పొద్దున్నే అక్కడే అల్పాహారం పెడతారు! మధ్యాహ్నం భోజనం పెడతారు! 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' పేరిట ఆధునిక మౌలిక సదుపాయాలతో మంచి చదువు చెబుతారు! విద్యార్థులను స్కూలుకు తీసుకెళ్లి.. తీసుకొచ్చే రవాణా సదుపాయాలూ ఏర్పాటు చేస్తారు! ఈ మేరకు రేవంత్ సర్కారు మూడు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టింది! ప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న నగదు రహిత ఆరోగ్య పథకం ఎట్టకేలకు పట్టాలకెక్క నుంది! దాదాపు 23.5 లక్షల మందికి ఈ పథకంలో లబ్ధి చేకూరనుంది. అంతేనా.. దేశంలోనే తొలిసారిగా ఉద్యోగులకు ప్రమాద బీమా పథకాన్నీ ప్రకటించింది! దురదృష్టవశాత్తూ, ఉద్యోగి ఎవరైనా ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబానికి రూ.1.2 కోట్ల పరిహారం దక్కనుంది!

## విద్యా శాఖకు రూ.26,674 కోట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న విద్యా శాఖకు బడ్జెట్లో ఏకంగా రూ.26,674 కోట్లు కేటాయించారు. అనేక కొత్త పథకాలను ప్రకటించారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి 33 జిల్లాల్లో 1,362 ప్రీ-ప్రైమరీ విభాగాలను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. రాబోయే విద్యా సంవత్సరంలో వీటిని 2,000 నుంచి 2,500 ప్రభుత్వ పాఠశాలలకు విస్తరించనున్నారు. ఇప్పటి వరకూ స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకం మాత్రమే అందుబాటులో ఉంది. ఇకనుంచి, ఈ పథకాన్ని ఇంటర్మీడియట్ వరకూ విస్తరించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నారు. అంతేనా.. ఇక నుంచి ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకూ విద్యార్థులకు అల్పాహార పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందజేస్తారు. అలాగే, ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలలను 'తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల'గా మార్చి.. వాటిలో అత్యాధునిక మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు.

## ఉద్యోగులకు వరాల జల్లు

బడ్జెట్లో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులపై వరాల జల్లు కురిపించారు. ప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు దాదాపు 23,51,000 మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకాన్ని ప్రకటించారు. దీనిని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేయనున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు 421 ఎంప్యానెల్ ప్రైవేటు ఆస్పత్రుల్లో 1,998 రకాల చికిత్సలు/శస్త్ర చికిత్సలు అందించనున్నారు. దీనికి ఉద్యోగుల వాటా కింద రూ.528 కోట్లు, ప్రభుత్వ వాటా కింద రూ.528 కోట్లు.. మొత్తం రూ.1026 కోట్లను ఖర్చు చేయనున్నారు. అలాగే, ఉద్యోగుల భద్రత కోసం దేశంలోనే తొలిసారిగా సమగ్ర ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.2 కోట్ల బీమా వర్తించనుంది. 60 ఏళ్ల వరకు రూ.10 లక్షల టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల కవరేజీ వర్తిస్తుంది. ఈ పథకం, 7.57 లక్షల ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తించనుంది.

## పంటలకు బోనస్‌కు రూ.3,500 కోట్లు

ఇప్పటి వరకూ సన్న వడ్లకే బోనస్ ఇస్తున్న ప్రభుత్వం.. ఇకనుంచి పంటలకు బోనస్ ఇస్తామని బడ్జెట్లో ప్రకటించింది. సన్న వడ్లకు బోనస్ కింద రూ.1800 కోట్లుగా ఉన్న కేటాయింపులను రూ.3,500 కోట్లకు పెంచింది. తద్వారా, సన్న వడ్లకే కాకుండా మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలకు కూడా బోనస్ ఇస్తామనే సంకేతాలను ఇచ్చింది. అలాగే, పంటల బీమా పథకానికి రూ.1886 కోట్లను కేటాయించింది.

## 'చేయూత' పథకానికి రూ.14,861 కోట్లు

చేయూత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ, ఫైలేరియా బాధితులు, గీత, నేత, బీడీ కార్మికులు వంటి వర్గాలకు సామాజిక పింఛన్లను అందిస్తున్న విషయం తెలిసిందే. దీనికింద దాదాపు 41.50 లక్షల మంది లబ్ధి పొందుతున్నారు. ఎవరైనా మరణిస్తే, ఆ కుటుంబంలోని వారికి.. అక్కడక్కడ కొత్త వారికి అవకాశం ఇస్తున్నారు. తప్పితే, కొన్నేళ్లుగా కొత్త పింఛన్లు ఇవ్వడం లేదు. తాజా బడ్జెట్‌లో కొత్తగా మరో 2 లక్షల మందికి చేయూత పింఛన్లను అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ.. నిధులను మాత్రం పెంచలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.14,861 కోట్లనే తాజా బడ్జెట్‌లోనూ కేటాయించింది.

## నీటిపారుదల శాఖకు మొత్తం 22,615 కోట్లు

కీలకమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు రూ.12,836 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. మొత్తం నీటిపారుదల శాఖకు 22,615 కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్‌లో భూసేకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ ఇదివరకే ప్రకటించారు. అయితే ఈ బడ్జెట్‌లో కేటాయింపుల్లేవు. దాంతో 12,836 కోట్ల నుంచే రూ.5 వేల కోట్లను భూసేకరణకు కేటాయిస్తారా..? లేక ప్రత్యేకంగా నిధులు ఇస్తారా...? లేదా..? తేలాల్సి ఉంది.

## బడ్జెట్ కేటాయింపులు ఇలా

**రూ.3,24,234 కోట్లతో రాష్ట్ర బడ్జెట్**
**మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు**
**మొత్తం రెవెన్యూ ఆదాయం - రూ.2,41,263 కోట్లు**
**రాష్ట్ర పన్ను ఆదాయం - రూ.1,48,185 కోట్లు**
**పన్నేతర ఆదాయం - రూ.35,730 కోట్లు**
**గ్రాంట్లు - రూ.24,166 కోట్లు**
**మొత్తం మూలధన ఆదాయం - రూ.82,870 కోట్లు**
**బహిరంగ మార్కెట్ రుణాలు - రూ.73,383 కోట్లు**
**కేంద్ర ప్రభుత్వ రుణాలు - రూ.5,500 కోట్లు**
**ఇతర రుణాలు - రూ.వెయ్యి కోట్లు**
**లోన్లు, అడ్వాన్సులు - రూ.1,486 కోట్లు**
**రెవెన్యూ వ్యయం - రూ.2,34,406 కోట్లు**
**మూలధన వ్యయం - రూ.47,267 కోట్లు**
**రుణాలపై వడ్డీ చెల్లింపులు - రూ.21,304 కోట్లు**
**రాష్ట్ర తలసరి ఆదాయం - రూ.4,18,931**

## శాఖల వారీగా కేటాయింపులు ఇలా :

**విద్యాశాఖ - రూ. 26,674 కోట్లు**
**వైద్యశాఖ - రూ. 13,679 కోట్లు**
**వ్యవసాయశాఖ - రూ.23,179 కోట్లు**
**విద్యుత్ శాఖ - రూ. 21,285 కోట్లు**
**పౌరసరఫరాలశాఖ - రూ.7,366 కోట్లు**
**పశుసంవర్ధకశాఖ - రూ.1,529 కోట్లు**
**కార్మికశాఖ - రూ.998 కోట్లు**
**మహిళ, శిశు సంక్షేమశాఖ - రూ. 3,143 కోట్లు**
**పర్యాటక రంగం - రూ.1,224 కోట్లు**
**ఎస్సీ సంక్షేమం – రూ.11,784 కోట్లు**
**ఎస్టీ సంక్షేమం – రూ.7,934 కోట్లు**
**బీసీ సంక్షేమం – రూ.12,511 కోట్లు**
**మైనార్టీ సంక్షేమం – రూ.3,769 కోట్లు**
**రాజీవ్ యువవికాసం - రూ.6 వేల కోట్లు**
**గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు**
**ఐటీ శాఖ – రూ.875 కోట్లు**
**పరిశ్రమలు - రూ.3,490 కోట్లు**
**పంచాయతీరాజ్ - రూ.33,688 కోట్లు**
**నీటిపారుదల శాఖ – రూ. 22,615 కోట్లు**
**రవాణా , ఆర్ అండ్ బీ - రూ.12,789 కోట్లు**
**న్యాయ శాఖ – రూ.2,367 కోట్లు**
**పురపాలకశాఖ – రూ.17,907 కోట్లు**
**హోంశాఖ – రూ.11,907 కోట్లు**
**గోదావరి పుష్కరాలు - రూ.500 కోట్లు**



## రాష్ట్రంలో ఇకపై 'ప్లస్ టూ'
# విద్యావిధానం

(మొదటి పేజీ తరువాయి)

అప్పగించామని అన్నారు. ఎవరికైనా అభ్యంతరా లుంటే ఆ కమిటీకి చెప్పుకోవచ్చని సూచించారు. కేశవరావు కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత దానిని అమలు చేయాలా, వద్దా అన్నది తాము నిర్ణయిస్తామన్నారు. 'ఇందిరా కుటుంబ జీవిత బీమా' పథకానికి రేషన్ కార్డు కలిగి ఉండటమే అర్హత అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉన్నాయని, ఆయా కుటుం బాల యజమానులందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను తాము ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఫ్యూచరిస్టిక్ బడ్జెట్ అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించిన 65 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.57 వేల కోట్ల రుణం ఇచ్చామన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లోని వారిని ఈ సంఘాల పరిధిలోకి తీసుకువచ్చి సహాయం చేస్తామన్నారు.

మేం చేసిన అప్పు.. గత అప్పులకే సరిపోయాయి..

తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47 లక్షల కోట్ల మేరకు అప్పులు చేస్తే.. అందులో రూ.3.30 లక్షల కోట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు వడ్డీలు, వాయిదాలు చెల్లించడానికే అయ్యాయని సీఎం రేవంత్ అన్నారు. కేవలం రూ. 17 వేల కోట్లు మాత్రమే ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేయగలిగామని చెప్పారు. ఒక్క కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా చేసిన అప్పుకే వడ్డీలు, వాయిదాల రూపంలో రూ.44 వేల కోట్ల దాకా చెల్లించాల్సి వచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు రాకున్నా.. ఇంత పెద్ద మొత్తంలో చెల్లించాల్సి వచ్చిందని తెలిపారు. బడ్జెట్లో పెట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుకు.. ఆదాయ మార్గాలను పెంచుకుంటామన్నారు. ప్రధానంగా జీఎస్టీ, మైనింగ్‌లలో లీకేజీలను వీలైనంత మేరకు తగ్గించడంతో ఆదాయం పెరుగుతోందని చెప్పారు. అప్పులను రీస్ట్రక్చర్ చేయడం ద్వారా వడ్డీ, వాయిదాల చెల్లింపుల భారం తగ్గించామన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అయితే ఆ భూముల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని క్యాపిటల్ ఇన్వెస్ట్ చేయాలన్నదే తమ విధానమన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని ప్రభుత్వ భూముల అమ్మకం ద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకోనున్నట్లు చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఏ గ్యారెంటీ ఎప్పుడు అమలు చేయాలన్నదానిపై తమకు ఓ ప్రణాళిక ఉందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. తాము ప్రతి విషయాన్నీ పబ్లిక్ డొమైన్‌లో పెడుతున్నామన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తమను సచివాలయానికే రానివ్వలేదని తెలిపారు. మూసీ నది అభివృద్ధి విషయంలో ముందుకే వెళ్లనున్నట్లు ముఖ్యమంత్రి పురుద్ఘాటించారు. మూసీ ప్రక్షాళన వల్ల నష్టపోయేవారికి మేలు చేయాలన్నది ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. గండిపేట నుంచి లంగర్ హౌస్ వరకు నదీగర్భం నుంచి ఇరువైపులా 50 మీటర్ల హద్దులను నిర్ణయించామని, హిమాయత్ సాగర్ నుంచి లంగర్‌హౌస్ వరకు రెండువైపులా 130 మీటర్ల చొప్పున ఉంటుందని అన్నారు. కిలోమీటర్ వరకు హద్దులు నిర్ణయించినట్లుగా బీఆర్ఎస్ పార్టీ తన మీడియాలో దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తాము ప్రజలకు జవాబుదారీ తప్ప.. కేసీఆర్, కేటీఆర్‌లకు కాదన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టును గాంధీ మనుమడు తప్పుబట్టడంపై రేవంత్ స్పందిస్తూ.. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాల మాయలో ఆయన పడి ఉంటారని వ్యాఖ్యానించారు. డీపీఆర్ పూర్తయిన తర్వాత కేంద్రానికి సమర్పిస్తామని, కేంద్రం గ్రాంటు ఇస్తుందా, గ్యారెంటీ ఇస్తుందా అన్నది అప్పుడు తెలుతుందన్నారు. కేంద్రం నుంచి వివిధ పథకాలకు నిధులు అడగడానికి నామోషీ అవసరంలేదన్నారు. ఫ్యూచర్ సిటీకి ఏజెన్సీని అపాయింట్ చేశామని, ఆఫీసు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.




# చిరందాసు ధనంజయకు గద్దర్ అవార్డు ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి గోల్డెన్ మేమంటూ ప్రశంసా పత్రం అందజేశారు. మరియు ఐదు లక్ష రూపాయలు ఇచ్చి గౌరవించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు బట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు, ఫిలిం ఛాంబర్ చైర్మన్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు వారి చేతుల మీదుగా అవార్డును అందజేశారు. చిత్ర యూనిట్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు అందజేసినందుకు చిత్ర యూనిట్ సభ్యులు ప్రభుత్వానికి మరియు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిరందాసు ధనంజ మాట్లాడుతూ మాకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.




# ఐదుగురిని మింగేసిన ఫొటో సరదా

- గోదారిలో మునిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతు
- ముగ్గురి మృతదేహాలు లభ్యం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొల్లిగూడెం గోదావరి తీరం వద్ద ఘటన
- మృతులంతా అమరావతి ఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థులు
- మిగిలిన వారికోసం గాలింపు చర్యలు ముమ్మరం

భద్రాచలం, (వార్త వేదిక సూర్య)-మార్చి 20:

సరదాగా ఫొటోలు దిగడానికి ప్రయత్నించి గోదావరిలో మునిగి ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. విహారానికి వచ్చిన వీరు తమ కుటుంబాలను అంతులేని విషాదంలో ముం చేశారు. ఏపీ- తెలంగాణ సరిహద్దుల్లోని ఏలూరు జిల్లా కుక్కునూరు మం డలం వేలేరు ప్రాంతంలో శుక్రవారం ఈ ఘోరం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దాటే సమయానికి మూడు మృతదేహాలను గజఈతగాళ్లు వెలికితీశారు. మరో ఇద్దరి ఆచూకీ కోసం నదిలో పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన ఏడుగురు విద్యార్థుల్లో ఇప్పుడు మిగిలిన ఇద్దరే ఆ ఘటనకు సాక్ష్యంగా నిలిచారు. ప్రమాదం నుంచి బయటపడిన చుండూరు దీపక్ అనే విద్యార్థి పోలీసులకు తెలిపిన వివరాలివి.. అమరావతిలోని ఎస్ఆర్ఎం కాలేజీలో దీపక్, గడ్డం హర్షవర్ధన్, గోకా తేజజ్ఞసాయి, పాశం సతీశ్‌కుమార్, చారుగండ్ల శ్రీకర్‌గుప్తా చదువుతున్నారు. స్నేహితుడికి చెందిన కారులో దీపక్, హర్ష, తేజ్, సతీశ్ బయలుదేరగా, దారిమధ్యలో విజయవాడలో దగ్గుబాటి నవదీప్ (ఉయ్యూరు కేఎల్‌యూ), భద్రాచలంలో శ్రీకర్, పొడిచేటి అభిరామ్ (ఇంటర్మీడియెట్) జత కలిశారు. శ్రీకర్, అభిరామ్‌లది తెలంగాణ. అందరు కలిసి భద్రాచలం రామాలయంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం పర్ణశాల వెళ్లి తిరిగి వచ్చి సినిమా చూశారు. అక్కడికి సమీపంలోని గోదావరి తీర ప్రాంతాన్ని చూడటానికి కొల్లిగూడెం ఇసుక ప్రాంతానికి వచ్చారు. అక్కడే ఉన్న గోదావరి తీరంలో స్నానం చేశారు. అనంతరం సరదాగా ఫొటోలు దిగాలని భావించారు. కానీ అక్కడ గోదావరిలో లోతుగా నీళ్లు లేకపోవడంతో ఇసుకలో సుమారు రెండున్నర కిలోమీటర్లు నడిచి అవతలివైపు రాళ్లగుట్టలతో ఉన్న గోదావరి వద్దకు వెళ్లారు. అక్కడ కృష్ణాజిల్లా కలిదిండి గ్రామానికి చెందిన చండూరి దీపక్ మినహా మిగిలిన ఆరుగురు ఒకరి చేతులు ఒకరు పట్టుకొని నదిలో మధ్యలో ఉన్న రాళ్లగుట్టలపైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ గోదావరి లోతును అంచనా వేయలేక నీళ్లలోకి జారారు. వీరిలో తేజ నది లోతులోకి వెళ్లాడు. మునిగిపోకుండా కాపాడటానికి హర్ష, సతీశ్, నవదీప్, శ్రీకర్, అభిరామ్‌లు ఒకరి చేయి ఒకరు పట్టుకుని తేజను లాగే ప్రయత్నం చేశారు. ప్రవాహం వేగానికి అందరూ నీటిలో మునిగిపోయారు. ఈ క్రమంలో హర్షకు ఈత రావడంతో ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఒడ్డునే ఉన్న దీపక్ కూడా ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. విషయం వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. భద్రాచలం ఎటపాక, కుక్కునూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెస్క్యూ టీమ్ గాలింపు చర్యలు చేపట్టగా, ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. వారిని శ్రీకర్, అభిరామ్, నవదీప్‌గా గుర్తించారు. వీరిలో శ్రీకర్ (20)), అభిరామ్ (17)లది తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం. నవదీప్ (19)ది కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం కనుమూరు. గల్లంతయిన వారిలో తేజ్‌ది (19) కృష్ణాజిల్లా ఉయ్యూరు. సతీశ్ స్వస్తలం మదనపల్లి.

సంపుటి 1 సంచిక 294 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ శనివారం, మార్చి 21, 2026




## అమరజీవి కామ్రేడ్ తిరందాసు గోపి గారి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తాం

### -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి



జైకేసారం గ్రామంలో తిరందాసు గోపి శుక్రవారం తొమ్మిదవ వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతూ తిరందాసు గోపి బ్రతికినంత కాలం కార్మిక వర్గం పేదల పక్షాన ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. తమ జీవితమంతా ప్రజా సమస్యలపై ఉద్యమించారని అన్నారు సిపిఎం పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా సిఐటియు భువనగిరి జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని అన్నారు కామ్రేడు తిరుందాసు గోపి గారు భౌతికంగా దూరమైన 9 సంవత్సరాలు గడిచిన ఆయన స్ఫూర్తితో సిపిఎం పార్టీని ముందుకు తీసుకెళ్తామని ఆయన ఆశలు సాధిస్తామని అన్నారు కామ్రేడ్ తిరందాసు గోపి గారికి నివాళులర్పించిన వారిలో గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,రాగిరు కిష్టయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తడక మోహన్,చిరిక సంజీవరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ జై కేసారం గ్రామ సర్పంచ్ సమిరెడ్డి భారతమాత జనార్ధన్ రెడ్డి గారు నాయకులు పొట్ట శ్రీనివాస్, చిరిక అలివేలు, జైకేసారం గ్రామ ఉపసర్పంచ్ బోదాసు స్వాతి వెంకటేశం గారు, మాడగోని మారయ్య, కోర్పురి జంగయ్య, పల్లె మల్లయ్య, పొట్ట సాంబశివులు, బోదాసు నరేష్ వనం విజయ్ కుమార్,పాలమాకుల రాకేష్, దొడ్డి లింగస్వామి అన్నం రాముడు తలాటి రాజు కోర్పూర్ ధనంజి, మాధగోని శివాజీ తదితరులు పాల్గొన్నారు



## ఉగాది విశిష్ట సేవ పురస్కారాలలో మానవత సేవా సారధి అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు నీలం శేఖర్..

(వార్తా వేదిక సూర్య) మార్చి 20



రామన్నపేట మండలంలోని ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు నీలం శేఖర్ సార్ గారికి ఉపాధ్యాయులలో సామజిక సేవకి గుర్తింపుగా ఉగాది విశిష్ట సేవ పురస్కారాలలో మానవతా సేవా సారథి అవార్డు అందుకున్నారు.

హైదరాబాద్ కళావేదిక ప్రాంగణంలో ప్రాగ్నిక ఆర్ట్స్ అకాడమీ, గంగోత్రి కల్చరల్ ఫౌండేషన్ వారు ఆ సంస్థ వ్యవస్థపాక అధ్యక్షులు శ్రీ ప్రవీణ్ మరియు పారిజాత గారు ఉమ్మడి తెలుగు రాష్టాలో ఉపాధ్యాయులలో ముగ్గురిని గుర్తించి వారికి అవార్డు అందించి సన్మానం చేయడం జరిగింది, ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ అనేక సామాజిక సంస్థలలో భాగస్వామ్యం అయితూ సామజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, దానిలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా నిరుద్యోగులకి ప్రేరణ కార్యక్రమాలు, ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకి సహాయ కార్యక్రమాలు, ప్రభుత్వ పేద విద్యార్థులకి అండగా ఉంటూ ఎన్నో సహాయ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నారు వారి సేవలని ప్రశంసించారు, కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు,సినీ గాయకులు,వివిధ రంగాల నుండి ప్రముఖులు పాల్గొని అనంతరం మన మండల వాసికి ఈ అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.. ఎంఇఓ గవ్వ జ్యోతి ,దొడ్డి స్వామి ,శేఖర్ , సురేందర్ రెడ్డి,బాసరాజు యాదగిరి ,మట్టా రెడ్డి ,తీగల జాన్ రెడ్డి , శ్రీమతి కమలాదేవి , శ్రీమతి భవాని , సీనా రెడ్డి , మణి , సైదులు ,రవి కుమార స్వామి మధు బాబు తదితరులు అభినందనలు తెలిపారు.

## కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ విపుగా నియమితులైన వేముల వీరేశం పలు శాఖ మంత్రులని కలిశారు

నల్గొండ టౌన్ మార్చ్ 20 వార్త వేదిక సూర్య



నేపథ్యంలో ఐటీ శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన లి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

# బడ్జెట్ లో విద్యారంగానికి నిధుల కేటాయింపు పెంచాలి

## పి.డి.ఎస్.యూ డిమాండ్

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ (2026-27 )బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి కేటాయింపులు నిరాశాజనకంగా ఉన్నాయని పి.డి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కామల్ల సంజయ్ ఒక ప్రకటనలో అన్నారు. శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి 26,674 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని అన్నారు. అంటే మొత్తం బడ్జెట్ లో కేవలం (8.22% ) మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు సుమారు రూ 8500 కోట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. వీటి విడుదల గురించి ప్రభుత్వం ఏమి పట్టనట్లు వ్యహరించడం సరికాదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్ట్ లో విద్యారంగానికి 15% కేటాయింపులు చేస్తామని ప్రకటించిందని, తాజాగా ఆకునూరి మురళి చైర్మన్ గా ఉన్న తెలంగాణ విద్యా కమిషన్ విద్యా రంగానికి 18% నిధులు ఇవ్వాలని సిఫార్సు చేసిందని, గతంలో ప్రొఫెసర్ కొఠారి కమిషన్ విద్యారంగానికి 30% నిధులు రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని సూచిందని అన్నారు. కానీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ తన పార్టీ మానిఫెస్ట్ లో ప్రకటించినట్లుగా కానీ, తానే నియమించిన కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా అమలు చేయకపోవడం



విద్యా రంగం పట్ల తన చిత్తశుద్ధిని, ప్రభుత్వ వైఖరినీ తేటతెల్లం చేస్తుందని అన్నారు. దేశ భవిష్యత్ ను నిర్మించే విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేయడం అన్యాయం అని వారు అన్నారు.

ప్రతిపాదిత బడ్జెట్ కేవలం జీతాలు, వేతనాలు, పెన్షన్ ల చెల్లింపుల కోసమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం, విశ్వవిద్యాలయాల అభివృధి కోసం, విద్యా సంస్థల ఆధునిక అభివృధి కోసం ఎటువంటి నిధులు బడ్జెట్ లో కేటాయించ కపోవడం ప్రభుత్వం యొక్క తీవ్ర బాధ్యతా రాహిత్యం ను తెలుపు తుందని అన్నారు.

తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణలు చేసి విద్యా రంగానికి కనీసం 20% - 30 % నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యా వేత్తలు కూడా బడ్జెట్ పెంపుదల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనలకు సవరణ చేసి అధిక నిధులు కేటాయించాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.


## కొత్తగా రాష్ట్ర ప్రభుత్వ విప్ గా నియమితులైన వేముల వీరేశం ముఖ్యమంత్రిని టీపీసీసీ అధ్యక్షుని కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు

నల్గొండ టౌన్ మార్చి 20 /వార్త వేదిక సూర్య/

నియమితులైన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ౹ూజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన లిబి నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఉన్నారు..



## ప్రభుత్వ విప్‌గా వేముల వీరేశం ఘనంగా సన్మానించిన అధ్యక్షులు పున్న కైలాష్ నేత!



నల్గొండ టౌన్ మార్చి 20 /వార్త వేదిక సూర్య/

ప్రజా నాయకుడు, నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం సముచిత గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన వీరేశం నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐజజ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఘనంగా సన్మానించారు! ఈ సందర్భంగా వేములవీరేశం శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించే నాయకుడికి ఈ పదవి దక్కడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. “ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే వేముల వీరేశం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు దక్కడం గర్వకారణం. వారి నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుంది.” అని డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత పేర్కొన్నారు!

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### - ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి మార్చి 20(వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంత్రుల గెస్ట్ హౌస్ ల ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్తున్న (సిఐటియు )ఆశ వర్కర్లని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఆశ వర్కర్లు ఆరోగ్య సమస్యలు నిరంతరం తెలుసుకొని మందులు సరఫరా చేస్తా ఉన్న గర్భిణీ స్త్రీలకు పౌష్టికహారం అందేలా చూస్తున్న ఆశా వర్కర్ల జీవితాల్లో వెలుగులు మాత్రం రావట్లేదని ఆయన అన్నారు కనీస వేతనం 18000 ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని మంత్రుల గెస్ట్ హౌస్ ముందుకి వెళుతున్న ఆశ వర్కర్లని సిఐటియు నాయకులని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని



ఖండించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు



## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా అందజేసిన చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్ మార్చి 20 వార్త వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని దర్గాలో శుక్రవారం రంజాన్ పండుగ



సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లు పేద కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ అన్నారు,లి చౌటుప్పల్ పట్టణంలోని మైనార్టీ కు రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం చైర్పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ. లిమైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు చేరువవుతున్నాయని, రంజాన్ తోఫా ద్వారా ముస్లిం సోదరులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హన్ను బాయ్, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, బాబా షరీఫ్, ముస్లిం మత పెద్దలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.



## వార్డు కార్యాలయాన్ని సందర్శించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, మార్చి 20(వార్త వేదిక సూర్య)

మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల నామాలగుండు వార్డు కార్యాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించారు కార్యాలయంలో ఇద్దరు అధికారులే ఉండటం చూసి షాక్ అయ్యారు అసలు విషయాన్ని అధికారులకు ఆమెకు వివరించారు వార్డు కార్యాలయాన్ని జోనల్ ఆఫీస్ కు తరలించినట్లు ఆమెకు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలా ప్రతి డివిజన్ వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు కానీ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకొనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు కార్యాలయాలను తొలగించడం ప్రజలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఎంత ఉందో ఈ ఒక్క సంఘటనతో తెలుస్తుందని అని అన్నారు .మళ్ళీ వార్డు కార్యాలయాలను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఈ ప్రభుత్వం ప్రాపర్టీ టాక్స్ 90శాతం మాఫీ చేస్తుందని ఈ నెల మార్చి 31 చివరి తేదీ అని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ముస్లిం సోదరి సోదరిమణులకు రంజన్ పండుగ శుభాకాంక్షలు

### ఎంపిపిఎస్ ఆర్కెపురం ఎస్జీటి: సయ్యద్ రూహి



సికింద్రాబాద్ మార్చి 20(వార్త వేదిక సూర్య)

ముస్లిం సోదరి సోదరిమణులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి ఎంపిపిఎస్ ఆర్కెపురం పాఠశాల ఎస్జిటి సయ్యద్ రూహి రంజన్ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ అద్భుతమైన రంజాన్ మాసం మీ జీవితంలో చేదు అనుభవాలను తొలగించి.. ముమ్ముందు మంచి అవకాశాలతో పాటు మంచి జ్ఞాపకాలను తీసుకురావాలని కోరుకుంటూ.. అదేవిధంగా మీ జీవితాల్లో వెలుగుతో పాటు ప్రేమను నింపి.. కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆకాంక్షిస్తున్నాను.

## ముస్లిం సోదరి సోదరిమణులకు రంజన్ పండుగ శుభాకాంక్షలు

### మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్



సికింద్రాబాద్ మార్చి 20(వార్త వేదిక సూర్య)

ముస్లిం సోదరి సోదరిమణులకు బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ రంజన్ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ అద్భుతమైన రంజాన్ మాసం మీ జీవితంలో చేదు అనుభవాలను తొలగించి.. ముమ్ముందు మంచి అవకాశాలతో పాటు మంచి జ్ఞాపకాలను తీసుకురావాలని కోరుకుంటూ.. అదేవిధంగా మీ జీవితాల్లో వెలుగుతో పాటు ప్రేమను నింపి.. కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో ఉంచాలని ఆకాంక్షిస్తున్నాను.

## గ్రామ పాలన ఆఫీసర్లను గ్రామాల్లోకి పంపించాలి - కౌన్సిలర్ కర్రోల శ్రీధర్

మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చి 20 (వార్త వేదిక సూర్య )



మొయినాబాద్ మున్సిపాలిటీ, 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ మొయినాబాద్ తాసిల్దార్ గౌతమ్ కుమార్ కు వినతి పత్రం అందించారు గ్రామస్తులకు ఇబ్బందులు గ్రామ పాలన ఆఫీసర్లు రెవెన్యూ ఆఫీసు వద్దనే ఉండి పనులు చేస్తున్నారని, దీంతో గ్రామంలో ఉన్నటువంటి సామాన్య ప్రజలకు చిన్నచిన్న భూ సమస్యలు, కులమాదాయ సర్టిఫికెట్ల కైనా రెవెన్యూ సంబంధిత ఏ పనులైనప్పటికీ తాసిల్దార్ కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి ఉందని కౌన్సిలర్ శ్రీధర్ తెలిపారు.

**వారానికి మూడు రోజులు గ్రామాల్లో ఉండాలి**

గ్రామ పాలన ఆఫీసర్లు వారానికి మూడు రోజులు గ్రామాల్లో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, గ్రామస్తులకు అందుబాటులో ఉండాలని కౌన్సిలర్ శ్రీధర్ కోశారు.తాసిల్దార్ హామీ గ్రామాల్లోకి జిపిఓలను పంపుతున్నామని, పదవ తరగతి పరీక్షలు పూర్తి కాగానే గ్రామాల్లోకి జిపిఓ లను పంపుతామని తాసిల్దార్ గౌతమ్ కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు తిమ్మగల చంద్రశేఖర్ ఎర్రోళ్ల రామచందర్ఎ లుగని లోకేష్ గౌడ్ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు

## మురుగు కూపంలో మైలర్‌దేవ్‌పల్లి.. నరకప్రాయంగా

# ఓల్డ్ కర్నూల్ రోడ్డు





**- డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం.. దుర్గంధంతో ప్రయాణికుల ఇక్కట్లు**

**- తాత్కాలిక మరమ్మతులతో కాలక్షేపం చేస్తున్న అధికారులు**

మైలర్ దేవ్ పల్లి, మార్చి 20 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ ఓల్డ్ కర్నూల్ రోడ్డుపై నరకం కనిపిస్తోంది. రాంచరణ్ ఆయిల్ మిల్, శివ సాయి ధర్మ కాంట పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోయింది.

గత కొంతకాలంగా ఇక్కడ మురుగు నీరు రోడ్లపైనే ఏరులై పారుతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే నిలిచిపోయిన మురుగు నీరు తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దీంతో అటుగా వెళ్లే పాదచారులు ముక్కు మూసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ మార్గంలో మురుగు నీరు నిలిచి ఉండటంతో వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పాదచారులు అడుగు తీసి అడుగు వేయడానికి కూడా భయం గురవుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పేరుకే వచ్చి పనులు చేస్తున్నారని, అవి కేవలం తాత్కాలికమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతం అంటువ్యాధులకు నిలయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని బాధితులు పేర్కొంటున్నారు.

ఇకనైనా అధికారులు స్పందించి, తాత్కాలిక చిట్కాలతో కాలక్షేపం చేయకుండా డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక నివాసితులు హెచ్చరిస్తున్నారు.

## బాబుల్‌రెడ్డి నగర్ లో సోమ శ్రీనివాస్ గుప్త - నీరజ దంపతుల చేతుల మీదుగా అచలగురు ఆశ్రమ గదికి భూమి పూజ






మైలర్ దేవ్ పల్లి, మర్చి 20 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ డివిజన్ బాబుల్‌రెడ్డి నగర్‌లో అచలగురు శ్రీ శ్రీధర శివరామ దీక్షిత సాంప్రదాయానికి చెందిన అచలగురు మందిరంలో ఆశ్రమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో నూతన ఆశ్రమ నిర్మాణానికి అదనపు గది ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది.మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త వారి ధర్మపత్ని నీరజ సేవా భావంతో ముందుకు వచ్చి, స్వంత నిధులతో ఈ గది నిర్మాణాన్ని చేపట్టడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా దాతలు సోమ శ్రీనివాస్ గుప్త – నీరజ దంపతులు తమ స్వహస్తాలతో భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఆశ్రమ విస్తరణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఈ అదనపు గదిని నిర్మిస్తున్నట్లు మందిర నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలను ఈ సందర్భంగా భక్తులు మరియు కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మందిరం పెద్దలు సందుల హన్మంత్ సాగర్, జక్కలపల్లి వెంకటయ్య, సందుల నారాయణ సాగర్, పల్లపు జగన్, పోతురాజు మల్లేష్, ఎటి రాములు, పెద్ద హనుమంత్ సాగర్, శంకర్, మణ్ణమ్మ, తిప్పన్న, బాలకృష్ణ, పాపిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు: శుభాకాంక్షలు తెలిపిన తోకల శ్రీనివాస్ రెడ్డి





మైలర్ దేవ్ పల్లి, మర్చి 20 ( వార్త వేదిక సూర్య ) :

మాల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తన అనుచరులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎంపీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.బడుగు బలహీన వర్గాల ఆశకిరణంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం శ్రమించిన ఉద్యమ నాయకుడిగా ఈటల రాజేందర్ చేసిన సేవలను ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. శంషాబాద్, బండ్లగూడ, జహంగీర్ మున్సిపాలిటీలతో పాటు నియోజక వర్గంలోని వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఈటల రాజేందర్ కి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుని చల్లని దీవెనలతో ఈటల రాజేందర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాలు మరియు డివిజన్ల పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగా కనిపిస్తుంది

### మాజీ కార్పొరేటర్ డా.సామల హేమ

సికింద్రాబాద్, మార్చి 20(వార్త వేదిక సూర్య)

తెలంగాణ ప్రభుత్వం ఇవాళ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు స్పందించారు. ఈ బడ్జెట్‌ను ఆమె "తెలంగాణ ప్రజలను మోసం చేసే ఖాళీ అంకెల పుస్తకం"గా పేర్కొంటూ, ప్రభుత్వ వైఫల్యాలకు ఇది అద్దం పడుతోందన్నారు.సంక్షేమ పథకాల అమలులో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చూపిన నిబద్ధత, పారదర్శకత ఇప్పుడు పూర్తిగా కనిపించడం లేదని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో చూపిన కేటాయింపులు కేవలం కాగితాలకే పరిమితమై, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ పాలనలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆమె గుర్తు చేశారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా రైతులకు నిజమైన భరోసా ఇచ్చిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు.రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చే విధంగా ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నారని, ఇది తెలంగాణ భవిష్యత్తుకు తీవ్ర ప్రమాదమని ఆమె హెచ్చరించారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఆర్థిక బలాన్ని ప్రస్తుత ప్రభుత్వం ధ్వంసం చేస్తోందని ఆమె తీవ్రంగా విమర్శించారు.ఈ బడ్జెట్ ప్రజల కోసం కాకుండా, రాజకీయ లాభాల కోసం రూపొందించబడినదని డాక్టర్ సామల హేమ గారు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లగలిగేది బి.ఆర్.ఎస్ పార్టీ మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు.

సంపుటి 1 సంచిక 294 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, మార్చి 21, 2026



చౌటుప్పల్, నారాయణపురం



# నాంపల్లి వేణుగోపాల స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 3,42,550

- సర్పంచ్ నక్క చంద్రశేఖర్ సమక్షంలో పారదర్శకంగా లెక్కింపు

- వీడియో పర్యవేక్షణలో కొనసాగిన కార్యక్రమం

- మార్చి 29న ఆలయ కమిటీపై కీలక సమావేశం

నాంపల్లి మార్చి 20(వార్తా వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో వెలసిన శ్రీ రాధా రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమం అత్యంత పారదర్శకంగా జరిగింది. గ్రామ సర్పంచ్ నక్క చంద్రశేఖర్, గ్రామ పెద్దల సమక్షంలో ఈ లెక్కింపును నిర్వహించారు. భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల ద్వారా మొత్తం 3,42,550 రూపాయల నగదు ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఎలాంటి అంతరాయం కలగకుండా, పూర్తిస్థాయిలో వీడియో పర్యవేక్షణలో ఈ లెక్కింపును చేపట్టారు. నోట్ల లెక్కింపు సమయంలో హుండీలో భక్తులు సమర్పించిన వెండి ఆభరణాలు లభించాయి. వాటిని దైవ సన్నిధిలో అందరి సమక్షంలో తిరిగి హుండీలోనే భద్రపరిచి, సర్పంచ్ నక్క చంద్రశేఖర్ తాళాలు వేశారు. హుండీకి ఉన్న రెండు తాళం చెవులను గ్రామ పెద్దల సమక్షంలో పున్న కోటయ్య, బెల్లి సత్తయ్య యాదవ్‌లకు అప్పగించారు. ప్రస్తుతం లెక్కింపు ద్వారా వచ్చిన నగదును సర్పంచ్ వద్ద భద్రపరిచినట్లు తెలిపారు.

దేవాలయ అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాలు, ధూపదీప నైవేద్యం మరియు అర్చకుల జీవన భృతి వంటి అంశాలపై చర్చించేందుకు ఈనెల 29 (ఆదివారం) ఉదయం 9:30 గంటలకు అంగడి బజార్‌లోని దేవాలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మెజార్టీ ప్రజల అభిప్రాయం మేరకు నూతన కమిటీల ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

ఈ సమావేశానికి నాంపల్లి పట్టణ ప్రముఖులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత, మహిళలు, వివిధ కుల సంఘాల పెద్దలు, అఖిలపక్ష నాయకులు మరియు పాత్రికేయులు నిర్ణీత సమయానికి హాజరై ఆలయ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ నక్క చంద్రశేఖర్ కోరారు.

# సంక్షేమ రంగాలను విస్మరించిన ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )



శుక్రవారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు, సంఖ్యలలో కేటాయింపులు ఎక్కువ మొత్తంలో కనిపిస్తున్నాయి తప్పా. ప్రజల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు కల్పించడం లో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం వెనకడుగు వేస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను వర్తింప చేయడంలో జాప్యం చేస్తుందని చెప్పారు. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి కేటాయింపులు ఎక్కువ మొత్తంలో కనిపించిన అవి ఆచరణలో మాత్రం ఖర్చు కావడం లేదన్నారు. నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి తగినన్ని నిధులను కేటాయించలేదన్నారు. నక్కల గండి డిండి ఎత్తిపోతల పథకమునకు బడ్జెట్లో ఈ రకంగా నిధులు కేటాయిస్తే పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి కావడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. సాగర్ ఎడమ కాలువ మరియు ఎమ్మార్పీ సైడ్ కాలువల మరమ్మతులు చేయడానికి నిధులు కేటాయించాలన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న చిన్న నీటి వనరుల ప్రస్తావన లేదన్నారు. గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖకు నిధులు కేటాయించినప్పటికీ అంతర్గత రోడ్ల నిర్మాణానికి తగిన నిధులను విడుదల చేయడం లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్లో కేటాయించిన నిదులను చూస్తే ఎన్ని సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్లకు నిధులను కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. ఇంత తక్కువ మొత్తంలో కేటాయిస్తే ఈ వర్గాల ప్రజలు అభివృద్ధి కావాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుందని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు ఈ బడ్జెట్ లో నైనా సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తావా అన్న హామీ అమలు చేయాలన్నారు. నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వాలన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఏ రకమైన చర్యలు తీసుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. మహిళా సంక్షేమానికి డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలతో పాటు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదుగుదలకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టలేదన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఈ రకంగా బడ్జెట్ కేటాయిస్తే ఎన్ని సంవత్సరాలు పడుతుందని ప్రశ్నించారు. విద్య, వైద్య రంగాలకు ఈ రకంగా కేటాయింపులు చేస్తే జిల్లా కేంద్రం లో ఉన్న వైద్య కళాశాలకు, మహాత్మా గాంధీ యూనివర్సిటీకి నిధులను తక్కువ కేటాయించారని చెప్పారు. మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. అలా జరగకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని చెప్పారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసంక్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించేందుకు ప్రజలు నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# నల్లగొండలో "ఆశ" ల ఆక్రందన

భారీ ర్యాలీ గా వెళ్లి మంత్రి కార్యాలయం ముట్టడించిన ఆశా లు

ఆర్డీవో కు వినతి

మూడు నెలల గా అందని జీతాలు

ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలి

పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం



నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )





రాష్ట్రంలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ 18 వేల వేతనం ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం డిమాండ్ చేశారు.

శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంత్రుల కార్యాలయం ముట్టడి లో భాగంగా దొడ్డి కొమరయ్య భవన్ నుండి పెదగడియారం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందిరా భవన్ ముట్టడి చేయగా పోలీసులు జోక్యం చేసుకొని ఆర్డిఓ అశోక్ రెడ్డిని పిలువగా వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అందుకు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మూడు నెలల నుండి పారితోషకాలు రావడం లేదని వెంటనే చెల్లించాలని కోరారు. ఆశా వర్కర్లపై టార్గెట్లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని. అనేకమంది ఆశా వర్కర్లు ఒత్తిడికి గురై మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిక్స్ వేతనం నిర్ణయించాలని. పారితోషకాల విధానం రద్దు చేయాలని. ఆరోగ్య శాఖ సంబంధంలేని ఇతర పనులు చేయించవద్దని అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్యలు పరిష్కరించే విధంగా ఎన్ హెచ్ ఎం స్కీంకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేశ్వరి కార్యదర్శి తవిటి వెంకటమ్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య లేకపాక రాజు సహాయ కార్యదర్శులు పెంజర్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు ఏదుళ్ళ సునీత ఆదిమల్ల సుధీర్ సిహెచ్ అనురాధ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సైదమ్మ రేణుక నవనీత కవిత శైలు తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టులను ఖండించండి**

**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రుల కార్యాలయాల ముట్టడి భగ్నం చేయడానికి పోలీసులు ఉదయం తెల్లవారుజామున మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య అన్నారు. జిల్లాలో సుమారు 22 పోలీస్ స్టేషన్లో 400 మంది వరకు ముందస్తు అరెస్టులు చేశారని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రజా పాలన అని చెబుతున్న ఇది రాక్షస పాలనగా మారిందని అన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులను ఉసూరుమనిపించిన బడ్జెట్





తపస్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్

తపస్ నల్లగొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )

విద్యా రంగానికి దశ దిశ చూపలేని తెలంగాణ బడ్జెట్ నిధులు విద్యా రంగానికి సరిపోవని తెలంగాణలో విద్యా రంగం విస్మరించబడుతుందని అనుకునేలా ఉందని ఉద్యోగ, ఉపాధ్యాయులు భావిస్తున్నారని.తపస్ నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్,తపస్ నల్లగొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పెండింగ్ బిల్లులు, పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణం అని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతించాల్సిన అంశమే అయినా నిర్దిష్ట నిధులు సరిపోవు. ఉచిత పథకాలకు ఇచ్చిన ప్రాధాన్యతతో పోలిస్తే విద్యారంగానికి సరైన కేటాయింపులు లేవని ప్రూఖా భావిస్తుంది. 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన రూ,, 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య,మానవ వనరులకు కేటాయించింది కేవలం 26,674 కోట్లు మాత్రమే.ఇది మొత్తం బడ్జెట్లో 8.2% మాత్రమే.అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి,మధ్యాహ్న భోజనం నాణ్యత పెంపుగురించి,అదనపు నిధుల కేటాయింపు గురించి ఎటువంటి ప్రస్తావన చేయలేదు.గత సంవత్సరం విద్యా రంగానికి 7.58 శాతం కేటాయించగా ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు.విద్యార్థులకు ఉదయం అల్పాహారం,ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన మంచిదే అయినా గత సంవత్సరం కంటే రూ. 3,566 కోట్లు అదనంగా పెంచి కేటాయించింది.ఈ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్,ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు వీటన్నిటి కోసం సరిపోకపోవచ్చు.అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంపుగురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన పట్టించుకోలేదు.విద్యకు 15% కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3 వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు. అసలు పి ఆర్ సి , డి ఎ పెండింగ్ బిల్స్ పై శ్రద్ధ లేకపోవడం దారుణం. ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ సూచన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 18% కేటాయించాలని టిపియుయస్ డిమాండ్ చేస్తుంది.

ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నా అవి దారి మళ్లకుండ చూడాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు,పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలి.ఆ నిధులకు మరికొన్ని జోడించాలి.తెలంగాణ పీఆర్సీ అమలు గురించి గానీ,అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ పెండింగ్ బిల్స్, డి ఎ లు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదు. ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది.ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం దారుణం అని పేర్కొన్నారు.



# ఎస్సీ సంక్షేమానికి 70% నిధుల కోత

దళితుల అభివృద్ధి ఒట్టి బూటకం

పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీ సంక్షేమానికి భారీగా నిధుల కోత విధించడం దళితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. గత బడ్జెట్‌లో రూ.40,232 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.11,784 కోట్లు మాత్రమే చూపించడం అన్యాయం. ఇది సుమారు 70 శాతం కోతగా నిలిచింది. దళితుల అభివృద్ధి పేరుతో మాటలు మాత్రమే చెప్పి, ఆచరణలో మాత్రం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని స్పష్టమవుతోంది. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం 'దళిత బంధు' పేరిట రూ.10 లక్షలు ఇస్తామని చెప్పి అమలు చేయలేకపోయింది. ప్రస్తుత ప్రభుత్వం 'అంబేద్కర్ ఓవర్సీస్' పథకం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని ప్రకటించినప్పటికీ, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం దారుణం.

దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చి, ఇప్పుడు వారి సంక్షేమాన్ని పూర్తిగా పక్కన పెట్టడం బాధాకరం. దళితుల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది.అందువల్ల, ప్రభుత్వం వెంటనే బడ్జెట్‌ను సవరించి కనీసం రూ.50,000 కోట్లు ఎస్సీ సంక్షేమానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళితుల నుంచి పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నాం.

సంపుటి 1 సంచిక 294 వార్త వేదిక సూర్య హైదరాబాద్ శనివారం, మార్చి 21, 2026

# బడ్జెట్లో బీసీలను పూర్తిగా నిరాశపరిచిన రాష్ట్ర ప్రభుత్వం



**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్**

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )

శాసన సభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎప్పటిలాగే ఈసారి కూడా బీసీలను నిరాశపరిచింది అని. ప్రభుత్వం పై బిజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ మండిపడ్డారు.

అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి వార్షిక బడ్జెట్లో ఇరవై వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి బీసీ సామాజిక వర్గాలను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తామని ఆశలు కల్పించి. అధికార పీఠం ఎక్కిన తర్వాత బీసీలను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నల్లగొండ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ పుల్లంల వెంకట్ నారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు


నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )



మాజీ మున్సిపల్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ మాజీ చైర్మన్ పుల్లంల వెంకట్ నారాయణ గౌడ్ 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య కార్పొరేటర్లు ఎదుల్ల శ్రీధర్ రెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, రేగట్టే అండాలు లింగస్వామి, నాగార్జున రెడ్డి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# కొండమల్లేపల్లి పశువుల సంత బహిరంగ వేలం ప్రకటన

**సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి**



దేవరకొండ మార్చి 20 (వార్త వేదిక సూర్య):-

నల్గొండ జిల్లాలోని మేజర్ గ్రామ పంచాయతీలలో ఒకటైన కొండమల్లేపల్లి పశువుల సంత టెండర్ కాలం మార్చి 31న ముగుస్తుండడంతో నూతన పాలకవర్గం 2026- 27 సంవత్సరానికి సంబంధించిన మార్చి 25న కొండమల్లేపల్లి పశువుల సంతను అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన కొండమల్లేపల్లి సర్పంచ్ యుగేందర్ రెడ్డి

దేవరకొండ మార్చి 20 (వార్త వేదిక సూర్య):-



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా పదో వార్డులోని మహాలక్ష్మి రైస్ ఇండస్ట్రీస్ వెనుక గల కాలనీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి తన స్వంత నిధులతో బోరు వేయించడం జరిగింది ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీని నెరవేర్చుడం జరిగినది

# విద్యారంగంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**కనీసం తాము ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం లేదు**

**ఎస్.ఎఫ్.ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్**

నల్లగొండ బ్యూరో, మార్చి 20 (వార్తా వేదిక సూర్య )

ఎస్.ఎఫ్.ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో విద్యారంగంపై చేసిన ప్రకటనలు వాస్తవ పరిస్థితులకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ తీవ్రంగా విమర్శించింది. బడ్జెట్ ప్రసంగంలో "నాణ్యమైన విద్య", "అంతర్జాతీయ ప్రమాణాలు", "డిజిటల్ అభివృద్ధి" వంటి మాటలు పదే పదే వినిపించినా, అవి కేవలం అంకెల గారడీ మాత్రమేనని ఎస్.ఎఫ్.ఐ అభిప్రాయపడింది. వాస్తవానికి మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లలో లో విద్యారంగానికి కేటాయించిన వాటా 26,674 కోట్లు (8.22%) ఇది కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15% కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోంది.

ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోంది. మండలానికి ఒక్క ఇంటర్నేషనల్ పాఠశాల అని ప్రకటించిన, కేవలం తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ అని అన్నారు తప్ప విద్యాకమిషన్ సిఫార్సు తగినట్లు బడ్జెట్ కేటాయింపులు లేవు. 5000 కోట్లు కేటాయింపు చేసి చేతులు దులుపుకొన్నారు. అసలు పాఠశాలలు మూసివేసే ఈ పాఠశాలలు పట్ల ప్రభుత్వం వీటిని కోనసాగించేలా నిర్ణయం తీసుకోవడం దుర్మార్గపు చర్యగా ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. బడ్జెట్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలపై ప్రభుత్వం 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు. ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉంటాయి. సుమారు రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఎస్ఎఫ్ఐ విమర్శిస్తుంది. బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది.



ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కానీ బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు. ఈ 100 కోట్లతో హాస్టల్స్ ఎలా బాగుపడతాయని. ప్రశ్నిస్తుంది ఎస్ఎఫ్ఐ. గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌళిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్.ఎఫ్.ఐ విమర్శించింది. వర్షం వస్తే కురిసే హాస్టల్ గదులు, తగిన ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల పరిస్థితి గురించి ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాగే గతం కంటే మొత్తం బడ్జెట్ పెరిగినప్పుడు విద్య రంగానికి కూడా బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని. ఎస్ఎఫ్ఐ భావిస్తోంది. ఇంటర్ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం., 118 ఎసిటి(ఐటిటి )విద్యార్థులకు నెలకు 2000/- స్కాలర్ షిప్స్ సాయం,బాగానే ఉన్నా ఆచరణలో అమలు చేయాలని అన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30% నిధుల కేటాయింపులు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల తక్షణ చెల్లింపులు చేయాలి. ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బడ్జెట్లో విద్యారంగంకు అన్యాయం

**-ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం**

**-ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం**

**-బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**

దేవరకొండ మార్చి 20 ( వార్త వేదిక సూర్య)



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్లో విద్యారంగంకు అన్యాయం జరిగింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ......ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని ఆయన అన్నారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,24,234 కోట్లలో విద్యారంగానికి కేటాయించిన మాత్రం కేవలం 26,674 కోట్లు (8శాతం) ఇది కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో మొదటి బడ్జెట్లో 15శాతం కేటాయింపు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిగా ఈ బడ్జెట్లో కూడా విస్మరించింది అని ఆయన తెలిపారు. కనీసం 10 శాతానికి కూడా చేరుకోకపోవడం ప్రభుత్వం మాటలకూ, చేతలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోంది అని ఆయన అన్నారు. ఉన్నత విద్యపై సవతి తల్లి ప్రేమ కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోంది అని ఆయన అన్నారు బడ్జెట్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలపై ప్రభుత్వం రూ. 4,343కోట్లు కేటాయింపు చేస్తామని చెప్పారు,కానీ గత బకాయిలు భారీగా పేరుకుపోయిన వాటి గురించి ప్రస్తావన లేదు. ఈ సంవత్సరం ఫీజులు మళ్ళీ అదనంగా ఉంటాయి. సుమారు రూ. 9,500 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినా, వాటి చెల్లింపుపై స్పష్టమైన ప్రణాళిక లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని ఆయన అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన నియామకాల సంఖ్యలు వాస్తవానికి గతంలో ప్రారంభమైన ప్రక్రియలే తప్ప కొత్త అవకాశాలు కావని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. బడ్జెట్లో 100 కోట్లు రెనోవేషన్ కోసం కేటాయింపు చేశారు అని 100 కోట్లతో హస్టల్స్ ఎలా బాగుపడతాయని ఆయన అడిగారు. గురుకుల అద్దె భవనాలు, కెజిబివిలు అదనపు బిల్డింగ్స్, సంక్షేమ వసతిగృహాల మౌళిక సదుపాయాలు ఈ అంశాలపై సరైన ప్రస్తావన లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. విద్య రంగానికి బడ్జెట్ పెంచాలని గత బడ్జెట్ కు ఈ బడ్జెట్ కు పెంచినట్లు కనిపించేది కానీ విద్యకు తీవ్ర మెండిచెయ్యి చుపారని అని అన్నారు. తక్షణమే బడ్జెట్ సవరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30శాతం నిధుల కేటాయింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల తక్షణ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా మాటలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు



# దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ మార్చి 20 (వార్తా వేదిక సూర్య ):-

రంజాన్ పండుగ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి,ప్రేమ,దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని,తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని ఆయన తెలిపారు. దేవరకొండ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని ఆయన తెలిపారు





# శాసనసభ విప్ గా నియమితులైన నేపథ్యంలో మంత్రులని ఎమ్మెల్సీలని కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్గొండ టౌన్ మార్చ్ 20 /వార్త వేదిక సూర్య/

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, శంకర్ నాయక్, గౌరవ ఎమ్మెల్యేలు బాలునాయక్, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు..

# దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాలు

దేవరకొండ మార్చి 20 ( వార్త వేదిక సూర్య ):-




ఉదయం 9:00 గంటలకు రంజాన్ పండుగ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.00గంటలకు కొండమల్లేపల్లి మండలంలోని గౌరికుంట తండాలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:30 గంటలకు చిన్నఅడిశెర్ల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సంజీవిని ట్రస్ట్ ఎదురుగా భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.00గంటలకు కొండమల్లేపల్లి మండలంలోని గుంటిమడుగు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి (జాతర) బ్రహ్మోత్సవాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.45 గంటలకు పిఏ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.30గంటలకు గుడిపల్లి మండలంలోని కేశంనేని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఆదిశంకర గోశాలలో గాలికుంటు టీకాలు పంపిణీ



రామన్నపేట, మార్చి 20,(వార్త వేదిక సూర్య) : మండలంలోని తుమ్మల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోగల ఆదిశంకర గోశాలలో పశువులకు, గేదెలకు సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.జ్యోత్స్న మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన ఆవులు మరియు గేదెలలో విపరీతమైన జ్వరము, కాళ్ళకి, నోట్లో పుండ్లు ఏర్పడడం, పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గడం, చూడి పశువులు ఈడ్చుకుపోవడం, మేత సరిగా మేయకపోవడం లక్షణాలు ఉంటాయని అన్నారు. రైతులకు ఆర్థికంగా నష్టం వాటిల్లు కుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 18 ఆవులకు 12 గేదెలకు, 5 దూడలకు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాజేందర్, మండల నరసింహ స్వామి, పాడి రైతులు శవ్వ శ్రీను, దేశగోని సుధీర్ ఇతర రైతులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర, సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

- బ్రాహ్మణ పల్లి అలకుంట్ల సుధాకర్ సర్పంచ్
- మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



గుండాల,మార్చి 20 వార్తవేదిక సూర్య : ముస్లింల పవిత్ర పండుగైన రంజాన్ పండుగ పురస్కరించుకుని ప్రజలకు , ముస్లిం సోదర సోదరీమణులకు బ్రాహ్మణ పల్లి అలకుంట్ల సుధాకర్ సర్పంచ్ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రతకు ,త్యాగానికి చిహ్నమని , పండుగను భక్తి శ్రద్ధలతో , ఆనందోత్సవాలతో జరుపుకోవలన్నారు. సేవాదృక్పథ భక్తి ప్రవృతులు , సోదరభావాలు మత సామరస్యాన్ని చాటి చెప్పే ఈ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిం చారు .రంజాన్ మాసమంతా ప్రపంచ వ్యాప్తంగా నెలరోజుల నిష్టతో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని అలకుంట్ల సుధాకర్ ప్రార్థించారు. మండల ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.

## రేవంత్ రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ కనగట్ల శ్రీశైలం ముదిరాజ్



మహేశ్వరం మార్చి 20 వార్త వేదిక సూర్య : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు వ ఎనుముల రేవంత్ రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ పర్వదిన శుభ సందర్భంగా మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివగంగ రాజరాజేశ్వరి రాజేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ కనగట్ల శ్రీశైలం ముది రాజ్,ముఖ్యమంత్రి ని కలిసి ఉ గాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన వ్యాపారవేత్త మల్లేష్ గౌడ్



వలిగొండ: మార్చి 20 (వార్తా వేదిక సూర్య ): వలిగొండ మండలం పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన స్థానిక వ్యాపార వేత్త సినీ నిర్మాత దర్శకులు పచ్చిమట్ల మల్లేష్ గౌడ్ శుక్రవారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పహిల్వాన్ పూర్ గ్రామానికి ఏళ్ళనాటి కల గోదావరి నదీ జలాలు గ్రామ రిజర్వాయర్ కు చేర్చి కల నెరవేర్చినందుకు కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో వలిగొండ మండల శాఖ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లయ్య మృతి పి.ఆర్.టీ యు కు తీరనిలోటు

- ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



మోత్కూరు, మార్చి 20 )వార్తా వేదిక సూర్య ): ఇటీవల ఆకాల మృతి చెందిన పి ఆర్. టి..యు. జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ళ ఎల్లయ్య మృతి పి ఆర్ టి యు సంఘానికి తీరని లోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు లోని ఆయన నివాసంలో ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లయ్య సతీమణి ఉమారాణికి పి.ఆర్ టి. యు.సంఘం తరపున ఇన్సూరెన్స్ 1 లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, గంటసంతల మధుసూదన్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మారపు వెంకటయ్య, మందుల కృష్ణయ్య, జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్, గుండాల ఎంఈఓ మన్నె అగ్గి రాములు మోత్కూరు, గుండాల అడ్డగూడూరు అధ్యక్షులు గాదే వెంకటేశ్వర్లు, జంపాల రాజు రవీందర్, , వివిధ మండలాల బాధ్యులు కూరెళ్ళ యాకస్వామి, కూరెళ్ళ రవి ఆవుల వెంకన్న, ఇండ్ల రాంప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, ఎస్సీ ఎస్టీ విచ్ కమిటీ విజిలెన్స్ దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి నీడ ఇందిరమ్మ ఇళ్లు

- పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ
- కల్వకోలు గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా నెరవేరిన సొంత ఇంటి కల





మహేశ్వరం మార్చి 20,(వార్త వేదిక సూర్య) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మండల ఇంచార్జ్ ఎస్సీఆర్పి,ఏపీఎం, సురేష్, ఎంజైరేగ్స్ ఈసీ ఆదిత్య పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు తిరుమల యాదయ్య, శిరీష, మహేందర్,కొండని గీత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన ఇండ్లతో సంతోషం వ్యక్తం చేస్తూ,తమ కుటుంబాలకు సురక్షిత నివాసం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు.

# చదువు మంచి సమాజానికి తొలి మెట్టు

- యూత్ బ్రిగేడ్ అధ్యక్షులు మేకల బాలు యాదవ్



భువనగిరి, మార్చి 20 వార్తవేదిక సూర్య : భువనగిరి కేంద్రీయ విద్యాలయంలో 1st క్లాస్ నుండి ఇంటర్ 2అం ఇయర్ అడ్మిషన్ ఓపెన్ అయ్యాయి. తలిదండ్రులు పిల్లల విద్య భవిష్యత్తుకు బాగుంటుంది. ఇక్కడ ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేస్తారు. తరగతి గదులు, ఆటస్థలం, లైబ్రరీ మరియు ప్రయోగశాలలు పాఠశాలలో ముఖ్యమైన భాగాలు. పాఠశాలలు ప్రాథమిక, ఉన్నత, ప్రైవేట్ మరియు ప్రభుత్వ రకాలుగా విభజించబడ్డాయి. సమగ్ర అభివృద్ధికి మరియు భవిష్యత్తు ప్రయోజకాల కోసం పాఠశాల విద్య చాలా ముఖ్యం. పాఠశాల గురించి ముఖ్యమైన నిర్మాణం,వసతులు పాఠశాలల్లో తరగతి గదులు, ప్రయోగశాలలు కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, మరియు ఆటస్థలాలు ఉంటాయి. విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, మరియు ఇతర కృత్యాలు ఇక్కడ జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలలు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు, ఆటల పోటీలు వంటివి నిర్వహి ంచబడతాయి. ప్రస్తుత మార్పులు: తెలంగాణలో, హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా కేంద్రంగా మార్చేందుకు, బ్రిటన్ నుండి 13 ప్రముఖ ప్రైవేట్ పాఠశాలలు తమ శాఖలను స్థాపించడానికి ఆసక్తి చూపు తున్నాయి. పాఠశాలల విద్యాభివృద్ధి అనేది మన ందరి సామాజిక బాధ్యత, మరియు దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ చదువుకోవడం అవసరం చాలా ముఖ్యం.

# కార్మిక నాయకుడు కామ్రేడ్ తిరందాసు గోపి

- ఎండి జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




జుయాదాద్రి భువనగిరి బ్యూరో మార్చి 20 (వార్తా వేదిక సూర్య) : యాదాద్రి భువనగిరి జిల్లాలో కార్మిక వర్గాన్ని ఒక్కతాటిపైకి తీసుకొచ్చి అనేక కార్మిక వర్గ పోరాటాలు నిర్వహించిన నాయకుడు కామ్రేడ్ తిరందాసు గోపి అని సిపిఎం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం కార్యాలయంలో గోపి 9వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా జుఖు జిల్లా అధ్యక్షులుగా జిల్లా విభజన అనంతరం జుఖు జిల్లా కార్యదర్శిగా జిల్లాలో పార్టీ నిర్మాణంలో తనదైన పాత్ర పోషించి క్రమశిక్షణ కార్యకర్తల తయారు రాజకీయ విద్య కార్మిక సంఘం నిర్మాణం చేయడంలో గోపి పాత్ర మరువలేనిది అని వారు అన్నారు. జిల్లాలో మహాజన పాదయాత్ర సమయంలో పాదయాత్రను సరైన పద్ధతిలో నడపడంలో ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో ఓపికగా నిర్వహించే వాడని వారు గుర్తు చేశారు. నిరంతరం పార్టీ నిర్మాణం కార్మిక సంఘం విస్తరణపై తన ఆలోచన ఉండేదని వారు అన్నారు వారి మరణం సిపిఎం ఉద్యమానికి కార్మిక సంఘానికి తీరని లోటు అని వారు అన్నారు వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, వడ్డేబోయిన వెంకటేష్, ఓల్దాసు అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చి 20 (వార్త వేదిక సూర్య ): మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్ లో 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల శ్రీధర్ ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాసాల సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ ఇఫ్తార్ అంటేనే ఆల్ ఆర్ ఈక్వల్ అని అర్థమని, మహమ్మద్ ప్రవక్త అన్ని కులాలను అన్ని మతాలను పిలిచి అందర్నీ ఒకే వర్ధ చేర్చ్ విస్తరు ఏసి కులాలకు మతాల కతీతంగా అందరూ సమానమని నాడు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారని గుర్తు చేశారు విందులో పాల్గొన్న ప్రముఖ్యులు మాజీ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి మాజీ వార్డ్ మెంబర్లు ఎండి షఫీ, తెలుగు ఎలగని ఎట్టయ గౌడ్ అశోక్ గౌడ్ ఎండి ఇస్మయేల్, ఎండి మహబూబ్, సద్దాం కర్రోల్ల నర్సింగ్ రావు, ధనరాజ్, కన్నా, రామచందర్విం దులో పాల్గొన్న గ్రామ ప్రజలు గ్రామంలోని పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విందులో పాల్గొన్నారు.

## తిరందాసు గోపి ఆశయాలను సాధిస్తాం

- బూర్గు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు




చౌటుప్పల్ మార్చి 20 (వార్తా వేదిక సూర్య) :భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు తిరందాసు గోపి గారి తొమ్మిదవ వర్ధంతి శుక్రవారం అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు గోపి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తిరందాసు గోపి కార్మికుల, కర్షకుల, హక్కుల సాధనకై పోరాడి సాధించిన కార్మిక నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, నాయకులు బత్తుల దాసు, బండారు నరసింహ, బత్తుల శ్రీశైలం, బొడ్డు అంజిరెడ్డి, ఆకుల ధర్మయ్య, ఉస్కాగుల రమేష్, చికూరు ఈ దయ, కందగట్ల ఆనంద్, బోయ యాదయ్య, బత్తుల లక్ష్మయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, బత్తుల రమేష్, కలకుంట్ల శివ, కనకయ్య, రాములు, రవి, పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

- బడ్జెట్లో ఫీజురియంబర్స్మెంట్ కు నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు
- విద్యారంగానికి కేటాయించిన 26674 కోట్లలో ఎంప్లాయిస్ జీతాలకే 24వేల కోట్లు పోతాయి
- అణిచివేత ఎక్కువైతే తుపాకులు పట్టే రోజులు వస్తాయి
- పల్లగొర్ల మోదీరాందేవ్



నార్కట్పల్లి మార్చి 20 (వార్తా వేదిక సూర్య) :బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు నార్కట్పల్లి బీసీ భవన్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3.24లక్షల కోట్ల బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 8% అంటే 26674నిధులు కేటాయించడం అ న్యాయం రాజ్యాంగం లోని కోటరీ కమిషన్ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 20% నిధులు కేటా యించాలంటే కేవలం 8 శాతం నిధులు కేటా యించడం అన్యాయం ఫీజు రియంబర్స్మెంట్ స్కాల ర్షిప్ల ఊసే లేదు 4000 నిరుద్యోగ భృతి రెండు లక్షల ఉద్యోగాలను గోవింద కొట్టారు ప్రభుత్వానికి మూసి ప్రాజెక్టు ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి అలాగే స్కైవర్లు ఫ్లై ఓవర్లు నిర్మించడానికి డబ్బులు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవంటారా కమీషన్లు వచ్చే పథకాలకే బడ్జెట్ కేటాయింపులు చేశారు ఇతర రాష్ట్రాల విద్యకు ప్రాధాన్యమిస్తూ వాళ్ల రాష్ట్ర బడ్జెట్లో బీహార్ 19 శాతం నిధులు మధ్యప్రదేశ్ 17%, రాజస్థాన్ 16%, కేరళ 14% పక్కనున్న తమిళనాడు 13.5% నిధులు ఆయా రాష్ట్రాలు విద్యకు పెద్దపీట వేసి పరిపాలన చేస్తుంటే తెలంగాణలో మాత్రం విద్యార్థులను బిచ్చ బతుకులు చేసింది ప్రభుత్వం , చేసిన 10 లక్షల కోట్ల అప్పుల్లో విద్యారంగానికి ఒక్క రూపాయి గిట్ల కేటాయించలేదు అయినా అప్పులు మాత్రం పేదలపై మోపుతున్నారు బడ్జెట్లో సంక్షేమ హాస్టళ్లకు మెస్చార్జీలు ఇస్తామన్న ఆలోచన లేదు విద్యా కమిషన్ను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి యూనివర్సిటీల అభివృద్ధి చేస్తామని చెప్పి నీరుగాయించారు.

కొత్త యూనివర్సిటీల మాటే లేదు విద్యను వ్యాపారం చేయొద్దని భారత రాజ్యాంగంలో ఉన్న విద్యని వ్యాపారస్తుల చేతులో పెట్టి విద్యార్థులతో చెలగాటలాడు తున్నారు ఈ ప్రభుత్వ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థిల సమస్యలను పరిష్కరించాలి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 20% నిధులు కేటాయించాలి పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు లేనిఎడల ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున మిలిటెంట్ ఉద్యమాలు చేస్తాం కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎంపీ మంత్రులను గెలవుట్ చేస్తామని హెచ్చరించారు ఈ ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, నాగిళ్ల యాదయ్య, మేకల రాములు, లతీఫ్, కప్పల నరసింహ, పీట్ల దుర్గయ్య, మొయినుద్దీన్, బాలు, రుద్రారం యాదయ్య, మత్స్యగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 294
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
శనివారం,
మార్చి 21, 2026

## పక్షవాత బాధితునికి వీల్ చైర్ అందజేత



**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన శ్యామల రామస్వామి రెడ్డి గత కొంతకాలం నుండి పక్షపాతం గురై మంచానికే పరిమితమయ్యారు. అతనిని గమనించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య శుక్రవారం రామస్వామి రెడ్డికి వీల్ చైర్ ను అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు రామస్వామి మాట్లాడుతూ తనకు వీల్ చైర్ అందజేసిన చైర్ పర్సన్ స్వప్న కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం సీనియర్ నాయకులు బద్దం నాగార్జున రెడ్డి, గడ్డం లక్ష్మయ్య, స్థానికులు దామరోజు సత్యనారాయణ, అర్ధ ప్రతాప్ రెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతా రామచంద్రస్వామి 45వ వార్షిక ఉత్సవాలు ప్రారంభం





**చౌటుప్పల్ మార్చి 20 వార్తా వేదిక సూర్య :** చౌటుప్పల్ మండలం లోని కొయ్యలగూడెం గ్రామం లో శ్రీ సీతా రామచంద్రస్వామి 45 వ వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నెల 19 గురువారం నుండి 29 వరకు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. నేడు స్వామి వార్లను విశేషంగా అలంకరణ చేసి,అఖండ దీపారాధన వెలిగించి గణపతి పూజ, స్వస్తివాచనం,ఋత్విక్కరణ తో ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్, దేవస్థాన అధ్యక్షులు కొలను మధుసూదన్ మాధవి,ప్రధాన కార్యదర్శి ఏలే శ్రీనివాస్ చంద్రకళ,శ్రీశైలం అఖిల భారత భక్త మార్కెండయ పద్మశాలి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు వర్కాల సూర్యనారాయణ, సూర్కంటి మోహన్ రెడ్డి, గడ్డం జయశంకర్, వర్కాల రఘురామ్, గుర్రం యాది రెడ్డి, కొలను గోవర్ధన్,కొయ్యడ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను సన్మానించిన బూర్గుల రాజు



**మహేశ్వరం మార్చి 20 వార్తా వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బూరుగుల రాజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మాదిగ జాతి కోసం మీ పోరాటం దేశ చరిత్రలో నిలుస్తుందని బూరుగుల రాజు పేర్కొన్నారు,

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల

**▸▸ మహేశ్వరంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశాలు చేసిన ఎంపీడీవో శైలజా రెడ్డి**







**మహేశ్వరం మార్చి 20 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఇంది ర'మ్మ ఇల్లు నూతన గృహప్రవేశాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల గృహ నిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లు. అసిస్టెంట్ ఏఈ చైతన్య .మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. తెలంగాణ ముది రాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. గ్రామపంచాయతీ సభ్యులు కాకి పరమేష్ ముదిరాజ్. స్వర్ణ గంటి సంజీవ. కడెమోని ప్రభాకర్. ఆకుల వీరు బాబు. ఆవుల కాడి శ్రీశైలం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్లగారి చందు. గ్రామ యువకులు బొమ్మనమైన మహేష్ బాబు. గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ రాజు నాయక్. సిబ్బంది దానప్ప గారి లక్ష్మణ్. పేయ్యాల కుమార్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు షేక్ సమీనా బేగం. మొలగాసి పద్మ జానకిరామ్. అనురాధ సామయ్య. ఎలగమౌని లక్ష్మి రాజు.తదితరులు పాల్గొన్నారు,

## వారాహి సిల్వర్ జ్యువెలరీ- ప్రీ-లాంచ్ ఈవెంట్‌లో మెరిసిన తేజ సజ్జ, మీనాక్షి చౌదరి



**హైదరాబాద్, మార్చి 20, వార్త వేదిక సూర్య :** వారాహి సిల్వర్ జ్యూవెలరీ ఘనంగా ప్రీ-లాంచ్ ప్రెస్ మీట్‌ని ఐటీసీ కోహినూర్ లో నిర్వహించింది. వారాహి సిల్వర్ జ్యూవెలరీ ఫ్లాగ్షిప్ స్టోర్ని మార్చి 28న వారాహి సిల్క్స్ కెపిహెచ్ బీ లో జరగబోయే గ్రాండ్ ఓపెనింగ్‌కు ముందుగా ఆసక్తిని పెంచుతూ.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హీరోయిన్ మీనాక్షి చౌదరి, హీరో తేజ సజ్జ హాజరై వారాహి సిల్వర్ జువెల్లరీ అదినేత మణిదీప్, స్పందనా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సిల్వర్ జువెలరీని అధికారికంగా ఆవిష్కరించారు. వారహి సిల్వర్ జువెలరీ అధినేత మణిదీప్ మాట్లాడుతూ.. ఈనెల 28వ తారీకు కెపిహెచ్‌బీలో తమ వారాహి సిల్క్స్ బ్రాంచ్ మొదటి అంతస్తులో వారాహి సిల్వర్ జువెలరీని ఘనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా ఇవ్వాల ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాము, ప్రపంచంలో ఎక్కడ యుద్ధాలు ఎటువంటి జరిగిన ఆయిల్, గోల్డ్ వంటి వాటి మీద మొదట ప్రభావం ఉంటుంది, గోల్డ్ రేట్ కూడా ఆకాశం అంటే ధరల్లో ఉన్నాయి, ఇటువంటి సమయంలో మధ్యతరగతి వాళ్ళు సామాన్యులు అందరూ సిల్వర్ జువెలరీని బాగా ఇష్టపడుతున్నారు. ఒక మధ్య తరగతి తండ్రి తన పిల్లలకి వివాహం చేయాలి అంటే ఇప్పుడు గోల్డ్ కొనే పరిస్థితి రేట్లు అందుబాటులో లేవు కానీ సిల్వర్ జ్యువలరీ సిల్వర్ మీద బంగారు పూత వంటి జువెలరీని ప్రతి ఒక్కరు అందుబాటు ధరల్లో కొనుగోలు చేయవచ్చు అని తెలిపారు.

## వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య) :** ఎస్సీ షెడ్యూల్ కులాల యాక్షన్ ప్లాన్ ప్రకారం 1 లక్ష రూపాయల విలువగల ఎలక్ట్రానిక్ 2 వీల్లర్ వాహనాలకు 3లక్షల విలువగల 03 త్రీ వీలర్ వాహనాలకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ క్రింద ఇస్తుందని ఎంపీడీవో బాలాజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఈ నెల నుంచి 17 నుంచి 24 వరకు దరఖాస్తులకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని ఇట్టి అవకాశాన్ని సంబంధిత షెడ్యూల్ కులాలకు చెందిన యువకులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య ):** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఓ సత్యనాథ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ బిందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ అలీ, అహ్మద్ , జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో సర్పంచ్ దారా నరసింహ



**మహేశ్వరం, మార్చి 20 (వార్త వేదిక సూర్య) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దారా నరసింహ, మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ( సర్పంచ్) ధర నరసింహ, ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్వారా నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమ ని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తోపాటు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేశారు,

## శిశు మరణాల నివారణకై చర్యలు తీసుకోవాలి



**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య) :** చిన్నారుల మరణాలను నివారించుటకు ప్రతి ఒక్కరూ అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 సంవత్సరాల లోపు వయస్సు గల శిశు మరణాల పైన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఏ వయస్సులో వేయించవల్సిన టీకాలు ఆ వయస్సులోనే వేయించాలని, గర్భిణీ స్త్రీలకు సకాలంలో అన్ని పరీక్షలు చేయించేలా చొరవ కోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికంగా పోషకాహారం తీసుకునేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్, మోత్కూరు, గుండాల, ఆత్మకూరు (ఎం ) వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యదర్శిగా శ్రీ రాములు



**మోత్కూరు, మార్చి 20( వార్త వేదిక సూర్య );** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మోత్కూరు పట్టణానికి చెందిన కూరెళ్ల శ్రీరాములు ను నియమిస్తూ డిసిసి అధ్యక్షులు , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సం దర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లో తాను చేస్తున్న పనితీరులను గుర్తించి జిల్లా కార్యదర్శిగా డిసిసి అధ్యక్షులు అయిలయ్య నియమించారని పేర్కొన్నారు. తన నియమాకానికి సహకరించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు బీర్ల అయిలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , మాజీ డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలి



**మోత్కూరు, మార్చి 20 (వార్త వేదిక సూర్య) :** మండల పరిధిలోని గ్రామాలలోనే భారత్ గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్ కొరతలేదని నిబంధనల మేరకు గ్యాస్ బుకింగ్ చేసిన వారందరికీ అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంటున్నప్పటికీ మోత్కూరు మండలంలోని గ్రామాలలో వారానికి ఒక్కసారి కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారానికి ఒక్కసారి గత రెండు, మూడు వారాలుగా గ్యాస్ డెలివరీ వాహనం రాకపోడంతో గ్రామాలలోని చాలామంది మోత్కూరు భారత్ కార్యాలయం, గోదాం ముందు గ్యాస్ కోసం క్యూ కడుతున్నారన్నారు., ఈ గ్యాస్ సకాలంలో రాకపోవడంతో గ్రామాలలోని వృద్ధులు వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు..రోజురోజుకు పెరుగుతున్న ధరలకు సతమత మౌతున్న సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం గృహ అ వసరాల కోసం వాడే గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు పెంచి వంటింట్లో మంట పెట్టిందన్నారు..ఇది ఇలా ఉండ గా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూ లకు ఒక్క సిలిండర్ అమలు చేస్తామని ప్రకటించిందని, పథకం లక్ష్యం గొప్పదైనప్పటికీ అమలులో ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. గ్యాస్ కొరత లేదంటూనే ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, గృహ అవసరాల కోసం బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు ఇబ్బందులు కలుగకుండా గ్రామాలలోనే గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు స్థిర నివాసం

**▸▸ ఆకన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమం**





**మహేశ్వరం, మార్చి 20, వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాట్రవత్ రోజా కొత్త ఇం టిలోకి గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాట్రవత్ జ్యోతి, ఉప సర్పంచ్ పులిజాల కవిత ప్రధానంగా హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రణాళిక వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు స్థిర నివాసం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోల్లెపాక సంజీవ, కాట్రవత్ ప్రభు, కావాలి రమేష్, కాట్రవత్ చిట్టిబాయి, బోల్లెపాక బాలమణి పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణయ్య, మహిళ సంఘం అధ్యక్షురాలు కమలమ్మ కూడా హాజరై లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్రవత్ వీరెందర్, చాకలి లక్ష్మణ్, రాము, శివ, శ్రీనివాస్, వెంకటేశ్, రాములు, నర్సింహా, పులిందర్, గంద్య , విజేందర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, కొత్త ఇంటి గృహప్రవేశాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**